# హరహర మహాదేవా..శంభో శివ శంభో..!

(మొదటి పేజీ తరువాయి ) :

**లింగోద్భవ ప్రాశస్త్యం:**

సృష్టికర్త బ్రహ్మ, స్థితికారుడు శ్రీమహావిష్ణువుకు తమలో ఎవరు గొప్ప అనే సంవాదం వస్తుంది..ముక్కోటి దేవతల్లో తామే గొప్ప అని ఎవరికి వారు పోటీపడుతారు.. చివరకు తమ వాదన తీర్చమని లయకారుడు మహాశివుడ్ని కోరుతారు.. ఆయన తన రూపంలో ఆద్యంతాలను ఎవరు గుర్తిస్తారో వారే గొప్పవారని చెబుతాడు.. దీంతో బ్రహ్మ విహంగ రూపంలో, విష్ణువు వరాహావతారంలో బయలు దేరుతారు. పరమేశ్వరుడి ఆదిని గుర్తించేందుకు విష్ణువు, అంత్యభాగాన్ని కనుగొనేందుకు బ్రహ్మ వెళ్తారు..ఎంత ప్రయత్నించినా లయకారుడి ఆద్యంతాలను గుర్తించలేక ఆయన్నే ఆశ్రయిస్తారు.. కరుణించిన పశుపతి శివలింగ రూపంలో తన విశ్వరూప దర్శనాన్ని అనుగ్రహిస్తాడు.. బ్రహ్మ విష్ణువులకు శివుడు విశ్వరూప దర్శన భాగ్యం కల్పించిన రోజునే మహాశివరాత్రి.. ఆయన మహాశివలింగంగా ఆవిర్భవించిన సమయంలో నిర్వహించేదే లింగోద్భవాభిషేకం.. శివరాత్రి పర్వదినంలో ఆలయ ప్రధానార్చకులు స్వామి వారికి 11 కాలాల్లో అభిషేకాలు నిర్వహిస్తారు.. వాటిలో 11వ కాలంలో లింగోద్భవాభిషేకం జరుగుతుంది.. ఈ లింగోద్భవాభిషేకాన్ని తిలకించిన వారికి సర్వపాపాలు తొలగి మోక్షం లభిస్తుందని పురాణ ప్రతీతి..

**బిల్వ పత్రం శివునికి ప్రీతికరం:**

శివునికి ప్రీతికరమైనది బిల్వ పత్రం.. అంటే మారేడు దళం.. త్రిగుణాకర స్వరూపమైన బిల్వ పత్రం శివుని పూజకు విశేషమైనది.. మారేడు దళములతో(ఆకులతో) శివుని పూజించడం వల్ల సర్వాభీష్టాలు నెరవేరుతాయని పురోహితులు తెలుపుతున్నారు.. మూడు జన్మల్లో చేసిన పాపాలు తొలగించే శక్తి మారేడు దళానికి ఉంటుందని పురాణాలు చెబుతున్నాయి..

**మహాశివరాత్రికి శివాలయాలు సిద్ధం:**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లాలోని పలు ప్రాంతాల్లో గల శివాలయాలు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి.. సులువుగా దర్శనమయ్యేలా ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు వంటివి నిర్వహకులు ఏర్పాటు చేసారు.. శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీశైలంలో జ్యోతిర్లింగ స్వరూపుడైన మల్లికార్జున స్వామి, భ్రమరాంబాదేవి సమేతంగా పూజలను అందుకునేందుకు ఆలయ నిర్వహకులు అన్ని ఏర్పాట్లు సి ద్ధం చేసారు..పుణ్య క్షేత్రాలను లక్షలాది మంది దర్శించుకోనుండడంతో నేడు శివ నామస్మరణతో శైవక్షేత్రాలు మార్మోగనున్నాయి..

## ప్రజల పక్షాన పోరాటాలు చేసేది కమ్యూనిస్టులే

**ఆస్పరి,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త:** ప్రజల పక్షాన నిలబడి అనేక పోరాటాలు చేసేది భారత కమ్యూనిస్టులే అని సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గిడ్డయ్య తెలిపారు. మంగళవారం మండల పరిధిలోనిబిల్లేకల్ గ్రామంలో సిపిఐ మండల కకార్యదర్శి విరుపాక్షి ఆధ్వర్యంలో సిపిఐ శతజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా సిపిఐ జెండాను ఎగురవేశారు.ఈ సంధర్భంగా నాయకులు మాట్లాడుతు నాయకులు మాట్లాడుతు భూమికోసం భుక్తి కోసం అణగారిన వర్గాల విముక్తి కోసం అనేక పోరాటాలు నిర్వహించిన ఘన చరిత్ర కలిగిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అన్నారు.భారతదేశంలో సంపూర్ణ స్వాతంత్రం కావాలని పిలుపు నిచ్చిన పార్టీ సిపిఐ అని వారు కొనియాడారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటానికి సన్నద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్రయ్య, సహాయ కార్యదర్శి కృష్ణమూర్తి, బ్రహ్మయ్య, హనుమంతు, దస్తగిరి, శ్రీనువాసులు,శివన్న, లక్ష్మన్న, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కేంద్రం రాయలసీమలోనే కొనసాగాలి

-సిఐటియు డిమాండ్..

**కోసిగి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** బ్యాంకింగ్ రంగంలో ఒక ఒరవడిని సాధించి గ్రామీణుల్లో సైతం నాటుకుని పోయిన ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయంను రాయలసీమలోనే కొనసాగించాలని కోరుతూ సిఐటియు మంగళవారం డిమాండ్ చేసింది..ఈ మేరకు కోసిగిలోని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ఎదుట నిరసనకార్యాక్రమాన్ని మండల కమిటీ చేపట్టింది.. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి కురువ రాముడు మాట్లాడుతూ గతంలో ఎంతో వైభవంతోరాయలసీమ ప్రాంత వాసులకు అతి చేరువలో బ్యాంకు సేవలను అందించే నిమిత్తం రాయలసీమ గ్రామీణ బ్యాంకు పేరిట కడప ప్రధాన కేంద్రంగా ఈ బ్యాంకును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.. అయితే బ్యాంకింగ్ రంగంలో ఎంతో ఎత్తుకు ఎదిగిపోతున్న ఈ బ్యాంక్‌లో అనంత గ్రామీణ బ్యాంకు, పినాకిని గ్రామీణ బ్యాంకులు విలీనమై ఆంధ్రప్రగతి బ్యాంకుగా ఏర్పడి కడప ప్రధాన కేంద్రంగా పనిచేస్తోందన్నారు.. అయితే ఇప్పుడు ఈ బ్యాంకు ప్రధానకేంద్రంను అమరావతికి తరలించడం సరికాదన్నారు..అంతేకాకుండా ఇతర బ్యాంకుల కంటే ఎక్కువ కస్టమర్లు కలిగిన ఈ బ్యాంకు ఎక్కువ బ్రాంచీలు కలిగిన అందరికి ఎటిఎంలు అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు..ఇలాంటి పేదల బ్యాంకు ప్రధాన కేంద్రంను అమరావతికి తరలించడం భావ్యం కాదనా న్నరు..వెనుకబడిన రాయలసీమ జిల్లాల్లో ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయం ఉండడం ఎంతో సముచితమని, కావున ఈ గ్రామీణ బ్యాంకుప్రధాన కార్యాలయం కడపలోనే కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వీరేష్, హనుమంతు, గోపాల్, చిన్నన్న, నూర్‌బాషా, రామాంజినేయులు, వీరేష్,తదితరులు పాల్గొనా న్నరు..

## బెలుం గుహల్లో కూల్‌వాటర్ ప్రారంభం



**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి25, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని బెలుంగుహలకు నిత్యం వేల సంఖ్యలో సందర్శకులు, చుట్టు ప్రక్కల గ్రామాల నుంచే కాకుండా పక్క రాష్ట్రాల నుంచి కూడా బెలుంగుహలను చూడటానికి వేల సంఖ్యలో ప్రజలు నిత్యం వస్తుంటారు. అందులో భాగంగా వేముల మండలం తుమ్మలపల్లి వద్ద ఉన్నటువంటి యుసీఐఎల్ ప్రాజెక్టు పరిధిలో ఉన్నటువంటి ఎస్ఎంఎస్ లిమిటెడ్ కంపెనీ బృందం ఒక రోజు బెలుం గుహలను సందర్శించి అక్కడ సందర్శకుల దాహార్తి కష్టాలను చూసి ఎస్ఎంఎస్ కంపెనీ డైరెక్టర్ కె.రామచంద్రరావు తమ కంపెనీ తరుపున సందర్శకుల దాహార్తి తీర్చడానికి కూల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుని అందులో భాగంగా నేడు లక్ష రూపాయల వ్యయంతో కూల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. బెలుంగుహల ఉద్యోగ బృందం వారు ఆయనను పూలమాలతో సత్కరించారు. సత్కరించిన వారిలో బెలుంగుహల మేనేజర్ అమర్‌నాథ్‌రెడ్డి, వెంకటరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, నిజాముద్దీన్, శ్రీను, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు భవిషత్తుపై లక్ష్యం ఉండాలి

**కొత్తపల్లి,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త:** విద్యార్థులకు తమ భవిషత్తుపై ఒక లక్ష్యం ఉండాలని గోకవరం జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు కె.వెంకటరమణాచారి విద్యార్థులకు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని గోకవరం జడ్పీ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు, సరస్వతిదేవి పూజోత్సవం ఘనంగా నిర్వమించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు విద్యార్థుల లక్ష్యం కోసం కష్టపడి చదవాలని ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన తరువాత ఏ రంగంలో వెళ్ళాలన్న స్పష్టత విద్యార్థులకు ఉండాలన్నారు. ఏకోర్సు చదవాలో నిర్ణయం తీసుకుని ఆ అంశానికి సంభందించిన జ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిషత్తు ఉంటుందన్నారు., అందరు బాగ చదివి సమయపాలన పాటించి 100 శాతం ఉత్తీర్ణత రావాలని తెలిపారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉఉపాధ్యాయులు వెంకటస్వామి, వెంకటరమణ, వెంకటాద్రి, రసూల్‌ఖాన్, షఫివుల్లా, విజయలక్ష్మి, సుబ్రమణ్యం. కలిముల్లా తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థుల విద్యాభివృద్ధే పౌజియా కరీం ఫౌండేషన్ లక్ష్యం

– విద్యకు పేదరికం అడ్డుకాకూడదు : రిటైర్డ్ చీఫ్ ఇంజనీరు

– ప్రతి ఏటా ఉర్దు విద్యాభివృద్ధికి రూ.12లక్షలు సహాయం

**వెలుగోడు,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త:** విద్యార్థుల విద్యాభివృద్ధే ఫౌజియా కరీం ఫౌండేషన్ లక్ష్యమని, విద్యకు పేదరికం అడ్డుకాకూడదని ఫౌజియా కరీం ఫౌండేషన్ చైర్మన్ రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ లైఫ్‌టైం అచ్చీవ్మెంట్ అవార్డు గ్రహీత ముల్లా అబ్దుల్ కరీం అన్నారు. అందులో భాగంగానే గత 14 సంవత్సరాలుగా ప్రతి ఏలా ఆత్మకూరు, వెలుగోడు ఉర్దూ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసించే విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ఉపాధ్యాయుల గౌరవ వేతనం కోసం, కళాశాల అభివద్ధి కోసం రూ.15 లక్షలు సహాయం అంధిస్తున్నామన్నారు. మంగళవారం స్థానిక జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ వవెంకటరమణ అధ్యక్షతన ఫౌజియా కరీం ఫౌండేషన్ స్కాలర్‌షిప్పు పంపిణి నిర్వహించారు. ఈ సంధర్భంగా ముల్లా అబ్దుల్ కరీం మాట్లాడుతు విద్యార్థులు ఉన్నత ఆశయాలు లక్ష్యాలు కలిగి విద్యను అభ్యసించినట్లేయితే దేనినైనా సాధించవచ్చు అన్నారు. ఉర్దూ ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు97శాతం మార్కులు సాధించడమే అన్నారు. వక్తలు నసురులా ఓలఖాన్, హిదాయత్ ఆలీఖాన్,సుల్లాన్‌మొహిద్దీన్ మాట్లాడుతు విద్యాభివృద్ధితో పాటు వరదల సమయంలో వరద భాధితులకు గృహ సామాగ్రి,దుస్తులు,రేషన్ పంపిణి చేసి ఉదారతను చాటుకున్నారన్నారు.అలాగే మెడికల్ క్యాంపులు నిర్వహించి ఉచిత పరీక్షలతో మందులను కూడా ఫౌజియా కరీం ఫౌండేషన్ ద్వారా అంధించారన్నారు.మహిళలకు కుట్టు శిక్షణా కేంద్రం ఏర్పాటు చేసి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేశారన్నారు.అనంతరం విద్యార్థులకు స్కాలర్‌సిప్పులు,ఉపాధ్యాయులకు గౌరవ వేతనాలు, కళాశాల అభివృఋుద్ధికి నిధులకు సంభంధించిన చెక్కులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో అంజుమెన్, ప్రశిడెంట్ మోమిన్ రసూల్, మైనార్టీ నాయకులు ఖలీల్‌ఖాన్, సయ్యద్‌బాష,డాక్టర్.అబ్దుల్ ఆఫ్రిన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శివరాత్రికి ఉచితబస్సు సౌకర్యం కల్పిస్తున్న చెరుకులపాడు ఎంపిటిసి బత్తినరాజేశ్వరి

**వెల్దుర్తి,ఫిబ్రవరి25,ప్రభాతవార్త**

మహాశివరాత్రి సందర్బంగా శైవక్షేత్రమైన బ్రహ్మగుండానికి వెల్దుర్తి నుంచి జాగరణ రోజున ఈనెల26న బుధవారం ఉచితబస్సు సరీ ్వసును ఏర్పాటుచేసినట్లు చెరుకులపాడు ఎంపిటిసి బత్తినరాజేశ్వరి తెలిపారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర వైకాపా కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి ఆశీస్సులతో మాజీ ఎంపిటిసి బత్తిన మల్లయ్య జ్ఞాపకార్థం వెల్దుర్తి పట్టణం నుంచి 4 కిలోమీటర్ల దూరంలో వెలసిన బ్రహ్మగుండం పుణ్యక్షేత్రానికి వెళ్లే భక్తులకు ఉచితబస్సు సర్వీసును ఏర్పాటుచేశామన్నారు.భక్తులు ఈ అవకాశాన్ని బ్రహ్మగుండ క్షేత్రానికి వెళ్తున్న భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.శివరాత్రి ఉత్సవాలు వైభవంగా జరగాలని ఆ బ్రహ్మగుండేశ్వరస్వామి,అమ్మవార్లను మొక్కుకున్నామన్నారు.

## వెలుగోడులో చికెన్ మేళా

**వెలుగోడు,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త:** వెలుగోడు పట్టణంలో మదీనా చికెన్ సెంటర్ యాజమాన్యం షంషీర్ ఆలీ, జన్నత్‌ఆలీ,ఫిరోజ్‌ఆలీ ఆధ్వర్యంలో చికెన్‌మేళా నిర్వహించి ఉచితంగా చికెన్ పకోడా, ఉడికిన గ్రుడ్లు పంపిణి చేశారు. మంగళవారం జరిగిన మేళాలో వారు మాట్లాడుతు బర్డ్ ఫ్లూ వదంతుల నేపథ్యంలో ప్రజలలో ఉన్న అపోహాలను తొలగించడానికి ఈ చికెన్ మేళాను నిర్వహించామన్నారు. దాదాపు 200 కేజీల చికెన్ పకోడా, ఉడికించిన రెండు వేల గ్రుడ్లను ఉచితంగా అందజేశామని వారు తెలిపారు.

## మందుబాబులకు న్యాయస్థానం బహిరంగ శిక్ష

**అవుకు, ఫిబ్రవరి25, ప్రభాతవార్త:** బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ పట్టుబడిన మందుబాబులకు న్యాయస్థానం వినూత్న రీతిలో శిక్ష విధించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 47 మంది మందుబాబులు బహిరంగంగా మద్యం సేవిస్తూ అవుకు పోలీసులకు పట్టుబడ్డారు. పోలీసులు వారిని న్యాయస్థానంలో హాజరుపరచగా కోవెలకుంట్ల న్యాయస్థానం మేజిస్ట్రేట్ వినూత్న రీతిలో వారిలో మార్పు రావాలని శిక్ష విధించారు. ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, అతి వేగం ప్రమాదకరమని వంటి ప్లకార్డులతో ప్రభుత్వ కార్యాలయాల వద్ద నిలబెట్టారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంతో ఈ శిక్ష వేశారని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ఇద్దరి పై కేసు నమోదు

**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి25, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని హనుమంతుగుండం గ్రామంలో మంగళవారం ఇంటి స్థలం విషయంలో షేక్ నబీరసూల్ అనే వ్యక్తిని అదే గ్రామానికి చెందిన సత్తిగారి జయరామిరెడ్డి, రాంగోపాల్‌రెడ్డి అనే వ్యక్తులు కాళ్లతో, చేతులతో కొట్టి చంపుతామని బెదిరించారని షేక్ నబీరసూల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దాడికి పాల్పడిన వారి పై కేసు నమోదు చేసినట్లు కొలిమిగుండ్ల సీఐ రమేష్‌బాబు తెలిపారు.

## దొంగతనం కేసులో ముద్దాయికి సంవత్సరం జైలు శిక్ష

**ఆలూరు రూరల్, ఫిబ్రవరి25, ప్రభాతవార్త:** ఆలూరు మండలం మొలగవెల్లి గ్రామంలో 4/4/2024లో రైతు భరోసా కేంద్రానికి ఉన్న తాళం పగలగొట్టి అక్రమంగా ప్రవేశించి ఎల్ఈడీ టీవీ, వాషింగ్‌మెషిన్, ప్రెజర్ కుక్కర్, ఎల్ఈడీ బల్బులు దొంగిలించినందుకుగాను ఆలూరు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో అనంతపురం జిల్లాకు చెందిన సర్వ భాస్కరాచారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించడం జరిగింది. ఆలూరు కోర్టులో ఛార్జీషీట్ దాఖలు చేయగా ఆలూరు కోర్టు జడ్జి విచారించి ముద్దాయికి ఒక సంవత్సరం సాధారణ జైలు శిక్ష మరియు రూ.5వేలు జరిమానా విధించారని ఆలూరు ఎస్ఐ దిలీప్ కుమార్ తెలిపారు.

## పెట్నికోటలో ప్రారంభమైన రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు

**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి25, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని పెట్నికోట గ్రామ సమీపంలో వెలసిన శ్రీ గుండు మల్లేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను కొలిమిగుండ్ల మండల వైసీపీ కన్వీనర్ అంబటి గురివిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యులు ఎర్రబోతుల ఉదయ్‌భాస్కర్‌రెడ్డిలు మంగళవారం ప్రారంభించారు. ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా వై.వి.ఎస్.నారాయణరెడ్డిని నిర్ణయించారు. ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న విధంగానే ఈ సంవత్సరం కూడా శివరాత్రి బ్రహ్మోత్సవాలు తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## ఎన్‌హెచ్‌ఆర్‌పీసీ జర్నలిస్టు సెల్ అండ్ పబ్లిక్ రిలేషన్ సెల్ చైర్మన్‌గా చిగిలి మంజునాథ్

– హర్షం వ్యక్తం చేసిన ఎన్‌హెచ్‌ఆర్‌పీసీ సభ్యులు, జర్నలిస్టులు సంఘాల నాయకులు

**కౌతాళంరూరల్, ఫిబ్రవరి25, ప్రభాతవార్త;** నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌పీసీ), జర్నలిస్టు సెల్ అండ్ పబ్లిక్ రిలేషన్ సెల్ కర్నూలు జిల్లా చైర్మన్‌గా కర్నూలు జిల్లా కౌతాళం మండలానికి చెందిన చిగిళి మంజునాథ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఎన్‌హెచ్‌ఆర్‌పీసీ చైర్మన్ ఆర్.కె.కంబగిరిస్వామి మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆర్.కె.కంబగిరిస్వామి మాట్లాడుతూ కర్నూలు జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టుగా ప్రజలందరికీ అందుబాటులో ఉండి జర్నలిస్టుగా ఎన్నో సేవలందిస్తూ, ప్రజలందరికీ న్యాయం జరిగేలా పత్రికల్లో రాస్తూ చిగిళి మంజునాథ్ సేవ చేస్తున్నాడన్నారు. ఆయన చేసిన సేవలను గుర్తించిన నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ నేషనల్ కమిటీ మరియు నేషనల్ లీగల్ అడ్వైజర్ కమిటీ చిగిళి మంజునాథ్‌ను జర్నలిస్టు సెల్ మరియు పబ్లిక్ రిలేషన్ సెల్ కర్నూలు జిల్లా చైర్మన్‌గా అధికారికంగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈ సందర్భంగా తోటి జర్నలిస్టులు, ఎన్‌హెచ్‌ఆర్‌పీసీ సభ్యులు ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చిగిళి మంజునాథ్ మాట్లాడుతూ తనను ఎన్‌హెచ్‌ఆర్‌పీసీ జర్నలిస్టు సెల్ అండ్ పబ్లిక్ రిలేషన్ సెల్ చైర్మన్‌గా నియమించడం సంతోషంగా ఉందన్నారు. అందరికీ అందుబాటులో ఉంటూ తన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ సమస్యల పరిష్కారానికి పోరాడతానని చెప్పారు.

## సైబర్ మోసాల పై అప్రమత్తంగా ఉండాలి

– ఎస్ఐ దిలీప్ కుమార్

**ఆలూరు రూరల్, ఫిబ్రవరి25, ప్రభాతవార్త:** ఇటీవల జరుగుతున్న సైబర్ మోసాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఆలూరు ఎస్ఐ దిలీప్ కుమార్ సూచించారు. మంగళవారం స్థానిక రాఘవేంద్ర డిగ్రీ కళాశాలలో సైబర్ నేరాల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎవరైనా సైబర్ నేరాల బారినపడితే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. అలాగే ఈవ్‌టీచింగ్‌కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## వేదావతి ప్రాజెక్టుకు వెయ్యి కోట్ల నిధులు కేటాయించాలి

**ఆలూరు రూరల్, ఫిబ్రవరి25, ప్రభాతవార్త:**

వెనుకబడిన ఆలూరు ప్రాంతంలో వేదావతి ప్రాజెక్టు నిర్మాణం కోసం వెయ్యి కోట్ల నిధులు కేటాయించేలా బడ్జెట్‌ను విడుదల చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దిలేటి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఐ మండల కార్యదర్శి రామాంజనేయులు ఆధ్వర్యంలో ఆలూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో వేదావతి ప్రాజెక్టుకు వెయ్యి కోట్ల నిధులు కేటాయించి నిలిచిపోయిన పనులను ప్రారంభించాలని తహసీల్దార్ గోవింద్ సింగ్‌కు వినతిపత్రం అందించారు. తుంగభద్ర దిగువ కాలువ పై ఆధారపడి ఇక్కడ ప్రజలు జీవిస్తున్నరన్నారు. నియోజకవర్గం కరువుకాటకాలకు నిలయంగా మారి పంట పొలాలు సాగునీరులేక, ప్రజలకు తాగునీరు లేక అనేక ఇబ్బందులు పడుతున్నరన్నారు. వేదావతి ప్రాజెక్టు ఎత్తిపోతల పథకాన్ని 8.5టీఎంసీల సామర్థ్యంతో నిర్మించి 80వేల ఎకరాలకు పైగా సాగునీరు అందించాలన్నారు. పాలకులు మారుతున్నా ఈ ప్రాజెక్టు ఒక అడుగు కూడా ముందుకు పడడంలేదన్నారు. భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. ఇక్కడి ప్రజలకు సాగునీటితోపాటు తాగునీరు అందాలంటే వేదావతి ప్రాజెక్టు నిర్మించాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి చేపల గోపాల్, ఏఐటీయుసీ తాలుకా కార్యదర్శి రంగన్న, ఏ.ఎన్.బాషా, రామాంజి, మల్లి, రాముడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గా భోగేశ్వరుడి గ్రామోత్సవ వరప్రయాణం

**గడివేముల, ఫిబ్రవరి25, ప్రభాతవార్త;** మండలంలోని శ్రీ దుర్గా భోగేశ్వర ఆలయంలో మహాశివరాత్రి పండగను పురస్కరించుకుని దుర్గా సమేత భోగేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాలను గడిగరేవుల గ్రామం నుంచి మంగళవారంనాడు పురవీధులగుండా మేళతాళాల నడుమ భక్తిశ్రద్ధలతో గ్రామోత్సవం వర ప్రయాణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈనెల 26వ తేదీన స్వామివారి ఆలయ ప్రవేశం, ధ్వజారోహణం తదితర పూజా కార్యక్రమాలు జరగనున్నాయని, 27న నందివాహనసేవ, తిరుమంజనం, కళ్యాణోత్సవం, 28న రథోత్సవం, మార్చి 1న నాకబలి, వసంతోత్సవంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని ఆలయ అర్చకులు శ్యాంసుందర్‌శర్మ, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## నేడే మహాశివరాత్రి

– రామలింగేశ్వరస్వామి ఆలయంలో స్వామివార్లకు పూజలు చేపట్టనున్న శివదీక్షాపరులు

**గడివేముల, ఫిబ్రవరి25, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలో ఈనెల 26వ తేదీన శ్రీ రామలింగేశ్వర దేవస్థానంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రాత్రి 11;30 గంటలకు లింగోద్భవ కాలంలో స్వామివారికి విశేషమైన పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు, గ్రామపెద్దలు తెలిపారు. అలాగే 27వ తేదీన శ్రీక్రోధి నామ సంవత్సరంలో శశిర రుతువు మాఘమాసం బహుళ చతుర్దశి గురువారం ఉదయం 9 గంటలకు శ్రీ చెన్నకేశవస్వామి దేవస్థానం మండపంలో శివపార్వతుల కళ్యాణం నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు బ్రహ్మయ్య తెలిపారు. శివదీక్ష స్వాములు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలు చేపడతామన్నారు. భక్తులు విరివిగా పాల్గొని శివపార్వతుల కళ్యాణం జయప్రదం చేయాలన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు

– మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి

**బనగానపల్లెరూరల్, ఫిబ్రవరి25, ప్రభాతవార్త:** బనగానపల్లె నియోజకవర్గ పరిధిలోని బనగానపల్లె, అవుకు, కోవెలకుంట్ల, సంజామల, కొలిమిగుండ్ల మండలంలోని ప్రజలకు రాష్ట్ర ఆర్అండ్‌బీ శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సోదరుడు, బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు నియోజకవర్గ పరిధిలోని ప్రజలందరూ సుఖ శాంతులతో, ఆయురారోగ్యాలతో, అష్టఐశ్వర్యాలతో రైతన్నలు భోగభాగ్యాలతో, పాడిపంటలతో కలకాలం సంతోషంగా ఉండాలని బీసీ రాజారెడ్డి ఆకాంక్షించారు.

## శివరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలి

**వెల్దుర్తి ఫిబ్రవరి25, ప్రభాతవార్త:** పట్టణానికి 4 కిలోమీటర్ల దూరంలో వెలసిన శైవక్షేత్రమైన బ్రహ్మగుండంలో ఈనెల 25 నుంచి మార్చి1వ తేదివరకు జరిగే శివరా త్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రతిఒక్కరు సహకరించాలని వెల్దుర్తి ఎస్సై అశోక్ అన్నారు.స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం వెల్దుర్తి సర్కిల్ సిఐ మధుసూధన్‌రావు ఆధ్వర్యంలో ఎస్సై అశోక్ పోలీస్‌సిబ్బంది,మహిళపోలీస్‌లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా ఎస్సై వారితో మాట్లాడుతూ ఉత్సవాలకు మండలం నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి భక్తులు అధికసంఖ్యలో హాజరవుతారన్నారు.భక్తుల రద్దీ పెరుగకుండా క్యూలైన్ వద్ద మహిళపోలీస్‌లు ఉండాలన్నారు.ట్రాఫిక్ సమస్య లేకుండా సేవ చేసేందుకు వచ్చే స్వచ్ఛంద వాలంటీర్లు, పోలీస్‌సిబ్బందికి సహకరించాలన్నారు.కొనేరు వద్ద,ఆలయ ప్రాంగణంలో ముఖద్వారం వద్ద వారికి కేటాయించిన ప్రాంతంలో విధులు నిర వ్వహించాలన్నారు.ఏది ఏమైనా ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేందుకు కృషి చేయాలన్నారు.ఆలయ ప్రాంగంణంలో పోలీస్ ఔట్‌పోస్టు ఏర్పాటుచేస్తున్నామన్నారు. భక్తులకు ఏమైనా సమస్యలు వస్తే వచ్చి తమ సిబ్బందికి తెలపాలని ఎస్సై ఈ సందర్బంగా కోరారు.చిన్నారులను వారి తల్లితండ్రులు జాగ్రత్తగా చూసుకోవాలన్నారు.ఉత్సవాల్లో ఎవరైనా సరే భకు_లకు ఇబ్బందులు కలిగిస్తే సహించబోమన్నారు.ఆలయ ప్రారంగణంలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.ఈత రాని వారు మెట్లవద్దే స్నానాలు చేయాలని కొనేటిలో దిగరాదని సూచించారు.

## ఆదోనిలో రోడ్డు వెడల్పు పనులు చేపట్టాలి

– రోడ్డు ప్రమాదాలతో ఆందోళనలో ప్రజలు

– దివ్యాంగుల సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షులు కమతం వెంకటేష్ డిమాండ్

**ఆదోనిలీగల్, ఫిబ్రవరి25, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలో రోడ్డు వెడల్పు పనులను చేపట్టాలని దివ్యాంగుల సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షులు కమతం వెంకటేష్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆదోని పట్టణంలో ఆదివారం శ్రీ చైతన్య స్కూల్ నుంచి డ్యాన్స్ ప్రాక్టీస్ ముగించుకుని తిరిగొస్తున్న బాలుడిపై లారీ వేగంగా వచ్చి నిండు ప్రాణాన్ని బలిగొన్న సంఘటన దురదృష్టకరమన్నారు. ఆదోని పట్టణ ప్రజలను ఈ సంగటన కలిచివేసిందన్నారు. రోజురోజుకు మితిమీరిపోతున్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలన్నారు. వెంటనే రోడ్డు వెడల్పు పను చేపట్టాలన్ననరు. ప్రభుత్వానికి వ్యాపారపరంగా రెండో ముంబాయిగా పేరుగాంచిన ఆదోని పట్టణంలో విచ్చలవిడిగా ఆటోల పార్కింగ్‌లో అనుమతి లేకుండా పెద్ద వాహనాలను పట్టణంలో ప్రవేశించడం ప్రజల ప్రాణాలకే భద్రత లేకుండా పోతుందన్నారు. మనిషి ఇంటి నుంచి బయటకు వచ్చి మళ్లీ ఇల్లు చేరుకుంటాడో లేదో అని అనుమానం కలుగుతుందన్నారు. రోజురోజుకు ట్రాఫిక్ సమస్య మితిమీరి పోయిందన్నారు.ఈ సమస్యను పాలకుల నిర్లక్ష్యమా అధికారుల అలసత్వమా అనే అనుమానం కలుగుతుందన్నారు. రోడ్డు ప్రమాదాలతో ప్రజలు ఆందోళన చెందుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు వెడల్పు పనులు చేపట్టి, ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలన్నారు. మరోసారి ప్రమాదాలు జరగకుండా నిండు ప్రాణాలను కాపాడాలన్నారు.

## శ్రీ సిద్ధేశ్వరస్వామికి వెండి నాగ ఆభరణం బహుకరణ

– దాతలు మానవపాటి సుబ్బారెడ్డి,మానవపాటి సుధీర్‌కుమార్‌రెడ్డి,సుమన్‌కుమార్‌రెడ్డిలను అభినందించిన శివస్వాములు...

**వెల్దుర్తి,ఫిబ్రవరి25,ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం వెల్దుర్తి మండల కేంద్రంలోని కొలంబావి వద్ద వెలసినటువంటి శ్రీ సిద్దేశ్వరస్వామి ఆలయంలో శివయ్యకు వెండి నాగఆభరణాలు దాతలు మానవపాటి సుబ్బారెడ్డి కుటుంబసభ్యులతో కలిసి బహుకరించారు.వెల్దుర్తి పట్టణానికి చెందిన మానవపాటి సుబ్బారెడ్డి,వరలక్ష్మిల కుమారులు మానవపాటి సుధీర్‌రెడ్డి,సుమన్‌కుమార్‌రెడ్డిలు తమ కుటుంబసభ్యులతో కలిసి నాగ ఆభరణాన్ని స్వామి వారికి అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర ్బంగా వారు మాట్లాడుతూ శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి మా ఇంటి దైవంగా మమ్మల్ని రక్షించే రక్షకుడిగా ఉండడం మాకు సంతోషకరమన్నారు.మా అభివృద్ధి ఆ స్వామి దీవెనలు ఉన్నాయన్నారు. మా ఇంటి దైవానికి మా వంతుగా మేము ఈ నాగ ఆభరణాన్ని శివయ్యకు అలంకరించామన్నారు.ఈ ఆభరణం విలువ దాదాపు రూ.2లక్షలకు పైగా ఉంటుందని ఆలయ పూజారి తెలిపారు.దాతలైన మానవపాటి సుబ్బారెడ్డి కుటుంబసభ్యులకు ఆలయ పూజారి ప్రత్యేక పూజలు జరిపించి తీర్థప్రసాదాలు అందించారు.దాతలు మానవపాటి సుబ్బారెడ్డి,మానవపాటి సుధీర్‌కుమార్‌రెడ్డి, సుమన్‌కుమార్‌రెడ్డి, కుటుంబసభ్యులను శివస్వాములు(శివ మాలాధారణ భక్తులు) ప్రత్యేకంగా అభినందించారు.

## ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలి

– లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ లీల వెంకటశేషాద్రి

– సబ్‌జైలును తనిఖీ చేసిన లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ లీల వెంకటశేషాద్రి


**ఆదోనిలీగల్, ఫిబ్రవరి25, ప్రభాతవార్త;** ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ లీల వెంకటశేషాద్రి సూచించారు. ఈ మేరకు మంగళవారం ఆదోని పట్టణంలోని సబ్‌జైలును లీల వెంకటశేషాద్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. సబ్ జైలులోని ఖైదీల బరాక్సస, రేషన్ స్టోర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముద్దాయిలు అందరికీ ఉచిత న్యాయవాదిని కల్పించే వెసులుబాటు ఉందని, ఆర్థిక స్థోమత లేని వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. లీగల్ సర్వీసెస్ అథారిటీ తరపున ఉచిత న్యాయవాదిని నియమిస్తామన్నారు. ఖైదీలు మంచి నడవడికను కలిగి ఉండాలన్నారు. క్షణికావేశంలో తప్పులు చేసి జైలుకు రాకూడదన్నారు. మంచి, చెడులు ఏమిటో తెలుసుకోవాలన్నారు. జీవితం చాలా విలువైనదని వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి యజ్ఞ నారాయణ, జైలు సూపరింటెండెంట్ నజీర్‌అహ్మద్, కారాగార సిబ్బంది, కోర్టు సిబ్బంది, అడ్వకేట్స్ పాల్గొన్నారు.

## భోధనాభ్యాసంను మెరుగు పరుచుకోవాలి

**గోనెగండ్ల ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

భోధనాభాస్యంను ప్రతి అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు మెరుగు పరుచుకోవాలని ఎంపీడీవో మణిమంజరి అన్నారు.మంగళవారం మోడల్ స్కూల్ నందు మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు జ్ఞానజ్యోతి శిక్షణా ముగింపు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం ఆరు రోజుల పాటు శిక్షణా కార్యక్రమంను మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రత్యేకంగా జిల్లా సమగ్ర శిక్షణ అడిషనల్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉపాధ్యాయులకు ఈ శిక్షణా కార్యక్రమం కింద ఆరు రోజులు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమాన్ని అంగన్‌వాడీ ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అలాగే ఆధ్యాత్మిక విద్యను అభ్యసించడం వల్ల మానసిక,శారీరక వికాసం పెంపొందుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఈవో రామాంజినేయులు,నీలకంఠ,ప్రిన్సిపల్ షహనా పర్విన్,పుల్లన్న, నారాయణరావు, డీఆర్పీలు షఫీఉల్లా,గోవర్ధన్‌నాయుడు,ఎల్లనాగరాజు పాల్గొన్నారు.


## నేషనల్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు విద్యార్థి ఎంపిక



**బనగానపల్లె, ఫిబ్రవరి25, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న గంగరపు మధు రోహిత్ అనే విద్యార్థి నేషనల్ మీన్స్ కమ్ స్కాలర్‌షిప్(ఎన్ఎంఎంఎస్)కు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణయ్య తెలిపారు. గత డిసెంబర్ నెలలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్స హించేందుకు జరిగిన ఎంపిక పరీక్షల్లో తమ పాఠశాల విద్యార్థి ఉత్తమ ప్రతిభ కనబరిచి మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు తెలిపారు. ఇందులో ఎంపికైన వారికి ప్రతి సంవత్సరం రూ.12వేలు చొప్పున నాలుగు సంవత్సరాల పాటు కేంద్ర ప్రభుత్వం స్కాలర్‌షిప్ అంది స్తుందని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి మెరిట్ స్కాలర్‌కు ఎంపికైన విద్యార్థి మధురోహిత్‌ను ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణయ్య, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు అభినందించారు.


## రైతుల సంక్షేమం కోసమే వాటర్‌షెడ్

– పీఓ వలిబేగ్



**హాలహర్వి, ఫిబ్రవరి25, ప్రభాతవార్త;** సన్న, చిన్నకారు రైతుల సంక్షేమం కోసమే కేంద్ర ప్రభుత్వం వాటర్‌షెడ్ పథకం ప్రవేశపెట్టడం జరిగిందని ప్రాజెక్టు ఆఫీసర్ వలీబేగ్ అన్నారు. మంగళవారం మండలకేంద్రమైన హాలహర్వి లోని వాటర్‌షెడ్ పథకాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వాటర్‌షెడ్ పథకం కింద బాపురం, హాలహర్వి, మాచనూరు గ్రామాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ పథకం ద్వారా రైతులకు ఇంకుడు గుంతలు, చెక్‌డ్యాంలు తదితర వ్యవసాయ పనులు చేయడం జరుగుతుందన్నారు. అలాగే అర్హులైన రైతుకు రాయితీ ద్వారా స్ప్రేయర్ పంపులు, ఆయిల్ ఇంజన్లు తదితర వ్యవసాయ పరికరాలను అందిస్తుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లికార్జున, జేఈ పురుషోత్తంరెడ్డి, టీడీపీ నాయకులు శ్రీధర్ పాల్గొన్నారు.

## వ్యవసాయ అధికారుల సలహాలతోనే అధిక దిగుబడులు



**హాలహర్వి, ఫిబ్రవరి02, ప్రభాతవార్త;** వ్యవసాయ అధికారుల సలహాలతోనే అధిక దిగుబడులు సాధించవచ్చని ఏఓ శివశంకర్అన్నారు. మంగళారం మండలంలోని విరుపాపురం, బిలేహాల్ గ్రామాల్లో వ్యవసాయ అధికారులు పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ శివశంకర్ మాట్లాడుతూ రైతులు పంటల సాగుకు ముందు మట్టి నమూనా పరీక్షలు చేయించుకోవాలని రైతులకు సూచించారు. మట్టి నమూనా పరీక్షలు చేయించుకోవడం వల్ల భూమి సారవంతం తెలుస్తోందన్నారు. పంటలకు రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులను వాడాలన్నారు. పంటలు సాగుచేసిన రైతులు తప్పనిసరిగా పంటల నమోదు చేసుకోవాలన్నారు. పంటల నమోదు చేసుకున్న రైతులకు పంటలబీమా, రైతు భరోసా తదితర సంక్షేమ పథకాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్లు వెంకటలక్ష్మి, రాజేంద్ర, విజయ్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

# నూతన రిజర్వాయర్లకు నిధులు లేవంటూ వందల కోట్లు దుబారా చేస్తున్న ప్రభుత్వం

- కృష్ణానది యాజమాన్యబోర్డును కర్నూలులో ఏర్పాటుచేసే వరకు పోరాడుతాం
- ఎపి అంటే అమరావతి, పోలవరం కాదు, అందరి ఆంధ్రప్రదేశ్
- రాయలసీమ సాగునీటిసాధన సమితి అధ్యక్షులు బొజ్జాదశరథరామిరెడ్డి



**నంద్యాల, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త ప్రతినిధి** కర్నూలులో కృష్ణానదియాజమాన్య బోర్డును ఏర్పాటుచేసే వరకు పోరాడుతామని రాయలసీమ సాగునీటిసాధన సమితి అధ్యక్షులు బొజ్జాదశరథ రామిరెడ్డి స్పష్టం చేశారు. కర్నూలులో బోర్డును ఏర్పాటుచేయాలని కోరుతూ మంగళవారం భారీగా తరలివచ్చిన రైతులతో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఎపి అంటే అమరావతి, పోలవరం కాదు, అందరి ఆంధ్రప్రదేశ్, కృష్ణానది యాజమాన్య బోర్డును కర్నూలులో ఏర్పాటుచేయాలని బ్యానర్లు చేతపట్టుకుని నినాదాలు చేశారు. ఈ ర్యాలీకి వైకాపా, సిపిఐ, సిపిఎం, ముస్లింలీగ్, ఎఐకెయస్, రైతు వాణిజ్య, వర్తక, కార్మికసంఘాలతో పాటు ప్రజాసంఘాలు మద్దతు ప్రకటించి ర్యాలీలో పాల్గొన్నాయి. ఈ ర్యాలీని నంద్యాలలోని పెద్దబండ ఆంజనేయస్వామి దేవాలయం నుంచి గాంధీచౌక్, కల్పనాసెంటర్, శ్రీనివాసనగర్ మీదుగా తహశీల్దారు కార్యాలయం వరకు కొనసాగించి అక్కడ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు పేరిట రాసిన లేఖను నంద్యాల తహశీల్దారు ప్రియదర్శినికి అందజేశారు. ఈ సందర్భంగా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ పట్టిసీమ ద్వారా కృష్ణాడెల్టాకు నీరందిస్తున్న నేపథ్యంలో శ్రీశైలం రిజర్వాయరు నీరు కృష్ణా డెల్టాకు అవసరం లేదన్నారు. శ్రీశైలం నుంచి వందలాది టిఎంసిల నీటిని దిగువకు విడుదల చేస్తూ సీమకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జనవరి 6,2021, జూలై 6, 2021న విజయవాడలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో కృష్ణానదియాజమాన్యబోర్డును కర్నూలు ఏర్పాటు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానం చేయగా తెలుగుదేశం పార్టీ మద్దతు ఇచ్చి అధికారంలోనికి వచ్చిన తర్వాత మాటమార్చి విజయవాడలో ఏర్పాటుచేస్తామని ప్రకటించడాన్ని తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రవిభజన తర్వాత పాలకులు ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలు ఇచ్చి నియంతలా వ్యవహరించడం మంచి పరిణామం కాదని హెచ్చరించారు. బోర్డును కర్నూలులో ఏర్పాటుచేయాలని సీమ వాసులు కోరుకుంటున్నారని, విరుద్ధంగా వ్యవహరిస్తే సీమవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని బొజ్జాదశరథరామిరెడ్డి హెచ్చరించారు. ఈ ర్యాలీలో సమితి ఉపాధ్యక్షులు వైఎన్.రెడ్డి, సిపిఐ పార్టీ నాయకులు రంగనాయకులు, సిపిఎం పార్టీ రాజశేఖర్, రైతు నాయకులు ఉప్పలపాటిబాలీశ్వరరెడ్డి, బెక్కంరామ సుబ్బారెడ్డి, ఎంసి. కొండారెడ్డి, ఐఎంఎల్ పార్టీ నాయకులు సలాం, వైకాపా నాయకులు సోమశేఖరరెడ్డి, జానోజాగోముస్లిం వేదిక జాతీయ కార్యదరి ్శ సయ్యద్ మహబుబ్‌బాష, క్రిస్టియన్ జెఏసి నాయకులు, వ్యాపారసంఘం నాయకులు సత్యనారాయణ, న్యాయవాదులు శంకరయ్య, నాగకృష్ణారెడ్డి, కరిమద్దెల ఈశ్వరరెడ్డి, అనేక ప్రజాసంఘాలు, రైతులు పాల్గొన్నారు.

## హమ్మయ్య నేలకోసిగికి నీరు వచ్చింది..

- కొత్త మోటర్ వేయించి నీటి సమస్య తీర్చిన సర్పంచ్..



**నేలకోసిగి(కోసిగి), ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** హమ్మయ్య నేల కోసిగి గ్రామంలో మంచినీరు వచ్చింది.. గత వారం రోజుల క్రితం మోటర్ చెడిపోవడంతో మంచినీటి ఎద్దడి నెలకుంది..దీంతో గ్రామంలోనీరు లేక ప్రజలు అవస్థలు పడ్డారు..ఈ విషయాన్ని ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి దృష్టికి గ్రామ సర్పంచ్ పశువుల హనుమంతమ్మ తీసుకెళ్లింది.. గ్రామంలో మంచినీరు కష్టష్టాలు మొదయ్యాయని చెప్పడంతో స్పందించిన ఎంఎల్ఎ వెంటనే మండల ఇంచార్జి మురళీమోహన్‌రెడ్డితో చర్చించి ఎంపీపీ లవకుశ ఈరన్న ద్వారామండల నిదులతో నేలకోసిగి గ్రామానికి కొత్త మోటర్‌ను అమర్చే విధంగా చర్యలు తీసుకున్నారు..దీంతో మంగళవారం వైకాపా యువ నాయకులు మఠంజగదీష్ స్వామి సహకారంతో కొత్త మోటర్ వేసి గ్రామానికి మంచి నీటిని సరఫరా చేసారు..మంచినీటి ఎద్దడి రాకుండా కృషిచేసిన గ్రామ వైసీపీ నాయకులు పశువుల లక్ష్మన్నను గ్రామ ప్రజలు అభినందించారు..

## నేడు మహాశివరాత్రి

ముస్తాబైన శివాలయాలు



**పగిడ్యాల, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** నేడు మహాశివరాత్రి కావడంతో మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న శివాలయాలు ముస్తాబైనాయి. పగిడ్యాల మండలం బీరవోలు బ్రిడ్జి వద్ద వెలసిన శ్రీ భీమలింగేశ్వరస్వామి " కొలిచిన వారికి కొంగుబంగారం " భారతదేశంలోని మహా పుణ్యక్షేత్రాల్లో సంఘమేశ్వర క్షేత్రం ఒకటి. సప్తనదులు ఒకచోట కలయిక వల్ల సప్తనదుల సంగమం అని పేరు. శివాలయాల చరిత్ర గురించి పూర్వీకుల కథనం. పాండవులు 5 లింగాలను ప్రతిష్ట చేయాలని తలపెట్టారు. ఆ నేపథ్యంలో 5 లింగాలు అవసరమని పురోహితులు ధర్మరాజుకు చెప్పడంతో కాశీకి వెళ్లి శివలింగాలు తెమ్మని భీముడిని ధర్మరాజు ఆదేశించాడు. కాశి నుంచి లింగాలు తెస్తున్న సమయంలో ముహూర్త గడియాలు సమీపిస్తుండగా లింగాన్ని ప్రతిష్ఠించాలని పండితులు ధర్మరాజుకు చెప్పడంతో వేపమొద్దును ప్రతిష్ఠించారు. ఈ విషయం తెలుసుకున్న భీముడు ఆగ్రహంతో శివలింగాలను విసిరివేయడంతో మల్లేశ్వరం, సోమేశ్వరం, సిద్ధేశ్వరం, కపిలేశ్వరం, సంగమేశ్వరంలోని ఐదు ప్రదేశాల్లో శివలింగాలు పడ్డాయి. దీంతో నదిలో స్నానాలు మాచరించి భక్తులు భీమలింగానికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆలయంలో వున్న వేపలింగానికి పూజలు చేస్తారని ధర్మరాజు చెప్పడంతో భీముడు శాంతించాడు. ధర్మరాజు ఆజ్ఞ ప్రకారం పూజలు చేయడం ఆనవాయితీగా జరుగుతూరావడం జరిగింది. అయితే శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణంలో ఆలయం 1981లో మునిగిపోవడంతో భీమలింగాన్ని 1987 సంవత్సరంలో బీరవోలు బ్రిడ్జి వద్ద భక్తులు ప్రతిష్ఠించారు. దీంతో మహాశివరాత్రి సందర్భంగా సమీప గ్రామాల ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని భీమలింగేశ్వరస్వామివారలకు ప్రత్యేక పూజలు నిర్వహించడం అనవాయితీగా కొనసాగుతుంది. మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రబరి 26 అనగా బుధవారం జాగరణ, బేస్తవారం రథోత్సవం, శు క్రవారం పారువేట కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారించాలి




**నందికొట్కూరు, ఫి బ్రవరి 25,ప్రభాతవార్త:** మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కారించాలని రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఏఐటియూసి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు మంగళవారం కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సంధర్భంగా ఏఐటి యూసి జిల్లా అధ్యక్షుడు వి.రఘురాంమూర్తి మాట్లాడుతు మార్చి 3న కలెక్టరేట్ వద్ద మహాధర్నా చేస్తామని, రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 6న ఛలో విజయవాడ కార్యక్రమం చేపడుతున్నామని ఆయన తెలిపారు. గత శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చినటు వంటి వాగ్దానాలు అమలుకై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళేందుకు కృషిచేస్తామని,మున్సిపల్ ఉద్యోగ,కార్మికుల వేతనాల చెల్లింపు పన్నుల అప్పగింత నిర్వహాణ,సాంఘీక భద్రత మున్సిపల్ శాఖకే పూర్తి భాధ్యత ఉండాలని ప్రైవేట్ కంపెనీ ఏజెన్సీల విధానాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు గోవిందు, నాగేశ్వరరావు, తిమ్మయ్య, సత్యరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఎఫ్‌టియు విలీన సభను జయప్రదం చేయండి

**నందికొట్కూరు,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త:** మార్చి 2వ తేదీన రాజమండ్రిలో జరిగే ఐఎఫ్‌టియు విలీన సభను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అరుణ్‌కుమార్ పిలుపు నిచ్చారు. మంగళవారం స్తానిక సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో పోష్టర్లను విడుదల చేశారు. ఈ సంధర్భంగా నాయకులు మాట్లాడుతు దేశంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం ఫాసిస్ట్ పాలన కొనసాగిస్తూ వలస పాలకులతో కొట్లాడి ససాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా రూపొందించి కార్మికులకు తీవ్ర అన్యాయం చేసి కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టి కకార్మికుల కడుపు కొడుతున్నాడని వారు విమర్శంచారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వై.నరసింహ్మలు, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు మజీద్‌మియ్యా, గోవిందు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## బసలదొడ్డిలో పొలం పిలుస్తుంది



**పెద్దకడుబూరు,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త**

మండల పరిధిలోని బసలదొడ్డి గ్రామంలో మండల వ్యవసాయాధికారి వరప్రసాద్ ఆద్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులనుద్దేశించి ఏఓ వరప్రసాద్ మాట్లాడుతూ రైతులు వ్యవసాయంలో సేంద్రీయ ఎరువుల వైపు మొగ్గు చూపాలని రసాయనిక ఎరువులు వినియోగం అధికం కావడం వలన అనేక నష్టాలకు దారి తీస్తాయన్నారు. బసలదొడ్డి గ్రామ రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపడం శుభపరిణామమని అయితే ఈ పద్దతులను అధిక సంఖ్యలో రైతులు పాటించినప్పుడే మంచి ఫలితాలు వస్తాయన్నారు. పురుగు మందులు వాడకుండ రైతులు పండించిన వ్యవసాయ ఉత్పత్తులను ప్రతి సోమవారం మండల కేంద్రంలో ప్రదర్శించేందుకు కార్యచరణ రూపొందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాన్ పెస్టిసైడ్ మేనేజ్‌మెంట్ మాస్టర్ ట్రైనర్ అనిల్ కుమార్,వ్యవసాయ సహాయకులు శ్రీనివాసులు,రైతులు చక్రపాణి, ఉసేని,గోవిందు,సతీష్,తిమ్మారెడ్డి,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవకై పోలీస్ ఉద్యోగానికి రాజీనామా

: సామాజిక వేత్త వివేకానంద తిరుమల సేవలు శబాష్

: తిరుమలను బిజెపిలోకి ఆహ్వానిస్తే మరిన్ని సేవలకు అవకాశం



**ఎమ్మిగనూరు, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:** ప్రజల కు నిస్వార్థంగా సేవ చేయాలనే సంకల్పం తో కల్మషం లేని మంచి మనస్సు కలిగిన ఎమ్మిగనూరు పట్టణంలోని వీవర్స్ కాలనీలో వివేకానంద స్వచ్ఛంద సంస్థ అద్యక్షుడు తిరుమల జీవితం ఎంతో మంది యువతకు ఆదర్శం.స్వామి వివేకానంద సిద్ధాంతాలను ఆచరిస్తూ ఎలాంటి లాభాపేక్ష లేకుండా నిస్వార్థంగా ప్రజలకు సేవలు అందించే తిరుమల జీవితం పై తెలుగుప్రభ దిన పత్రిక ప్రత్యేక కథనం. ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన తిరుమల గత 30 ఏళ్ల క్రితం పోలీస్ ఉద్యోగానికి ఎంపిక అయ్యాడు. దాదాపు 5 ఏళ్ళు పాటు పోలీస్ గా బాధ్యతలు నిర్వహించారు. ఆ తరువాత పోలీస్ ఉద్యోగానికి రాజీనామా చేసి ప్రజా సేవా కు అంకితం అయ్యాడు. పెళ్లి చేసుకుంటే బంధాలు అనుబంధాలు అడ్డు వస్తాయనే ఆలోచనతో వ్యక్తిగత సుఖ సంతోషాలు కు దూరంగా ఉంటూ తన జీవితం కు సేవా ఉంటే చాలానే సంకల్పం తో జీవిస్తున్నాడు. తిరుమల దాదాపు 30 ఏళ్ళు గా ఎమ్మిగనూరు పట్టణం తో పాటు పరిసర ప్రాంతాలు ప్రజలకు విద్యార్థులు ,క్రీడాకారులు యువతకు అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజల అభిమానాన్ని సంపాదించుకున్నారు.ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తం అందిస్తూ మీకు నేనున్నాను అంటూ మానసిక ధైర్యాన్ని ఇస్తున్నాడు. ఇప్పటివరకు 100 రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు.వ్యక్తిగతంగా స్వయంగా 45 సార్లు రక్తదానం చేశాడు. తలసేమియా బాధితులకు ప్రతి నెల కు 2 ద్వారా రక్తదానం ఇప్పిస్తున్నాడు. యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా క్రీడలు ఏర్పాటు చేయిస్తూ క్రికెట్ బ్యాట్లు, బాల్స్ ను ఉచితంగా అందజేస్తున్నాడు. వీవర్స్ గ్రౌండ్ లో క్రీడలు ఆడటానికి వచ్చే విద్యార్థులు ,క్రీడాకారులకు వీవర్స్ కాలని లోని స్వామి వివేకానంద స్వచ్ఛంద సంస్థ ఆఫీసు లో త్రాగు నీటి ట్యాంక్ ఏర్పాటు చేయించి దాహార్తి ను తీర్చుతున్నారు. ప్రతి ఏడాది నిరుద్యోగుల కోసం ఉచితంగా డిఎస్సి, బ్యాంక్ , పీఈటి కోచింగ్ ఇప్పిస్తూ అండగా ఉంటున్నాడు. తిరుమల ద్వారా ఉచితంగా కోచింగ్ తీసుకొని అనేక మంది ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించారు. ఇతని పిలుపు ఇస్తే వందలాది మంది సేవా చేసేందుకు ముందుకు వస్తారు. పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తున్నాడు. మూగజీవాలను అక్కున చేర్చుకుని వాటికి ఆహారాన్ని అందిస్తూ ఆకలిని త్రాగు నీటి దాహార్తి ను తీర్చుతున్నాడు. గుడికల్ కొండల్లో భారీ ఎత్తు లో జాతీయ జెండాను కట్టి దేశ భక్తి ను చాటుకుంటున్నాడు. స్కూల్ పిల్లలకు అవసరమైన నోట్ పుస్తకాలు,క్రీడాకారులకు క్రీడ వస్తువులు అందజేస్తూ మంచి మనుసు ను చాటుకుంటున్నాడు. తిరుమల చేసే సమాజ సేవా కార్యక్రమాలు కు పట్టణ ప్రజలు ప్రముఖులు, మానవతవాదులు ప్రోత్సహిస్తూ అభినందిస్తున్నారు. ఇలాంటి సేవా గుణం కలిగిన తిరుమల ను బిజెపి లాంటి జాతీయ పార్టీ లోకి చేర్చుకుంటే బిజెపి కు బలోపేతానికి ఉపయోగ పడుతుందని ప్రజలు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. అలాగే తిరుమల కు కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేసే అవకాశం దక్కుతుందని భావించవచ్చు.

## ఎరువులు అధికధరలకు విక్రయిస్తే చర్యలు

**రుద్రవరం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**



ఎరువుల దుకాణదారులు మందులను రైతులకు అధికధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని మండల వ్యవసాయాధికారి రంగనేతాజీ హెచ్చరించారు. మంగళవారం చాగలమర్రిలోని న్యూశ్రీలక్ష్మివెంకటేశ్వర ట్రేడర్స్ ఎరువుల దుకాణమును ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతవారం అధికధరలకు యూరియా విక్రయాలు జరుపడంతో యూరియా స్టాకును సీజ్ చేసి 6ఎ కేసు నమోదు చేశామన్నారు. అలాగే ఎరువుల లైసెన్సును సస్పెండ్ చేసి 15రోజుల పాటు ఎవరికి అమ్మకాలు జరుపరాదని ఆదేశాలు జారీ చేశామన్నారు. లైసెన్సు సస్పెండ్ చేసిన రోజు నుంచి తదుపరి 15రోజుల వరకు రైతులు సదరు న్యూశ్రీ లక్ష్మివెంకటేశ్వర ట్రేడర్స్ నందు ఎలాంటి ఎరువులు కొనుగోలుచేయరాదన్నారు. దుకాణదారులు అమ్మకాలుజరిపినట్లయితే సదరు లైసెన్సు రద్దుచేసి కేసునమోదు చేస్తామని హెచ ్చరించారు. ఈ కార్యరకమంలో వ్యవసాయ సిబ్బంది, దుకాణయజమాని, తదితరులు పాల్గొన్నారు.

## పంటల సస్యరక్షణచర్యలపై రైతులకు అవగాహన

**చాగలమర్రి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**



పంటలను తెగుళ్లు, కీటకాలపై తీసుకోవాల్సిన సస్యరక్షణపై మండల వ్యవసపాయాధికారి రంగనేతాజీ రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మంగళవారం మండలంలోని చింతలచెరువు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ మొక్కజొన్న, సజ్జపంటలలో సస్యరక్షణపై రైతులకు వివరించారు. అదేవిధంగా ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన రైతు విశిష్టసంఖ్య ఆవశ్యకతను వివరించారు. ప్రభుత్వ ప్రతి పథకంనకు ఈ విశిష్ట సంఖ్య ఆధారం కావున సొంత పొలం కలిగిన ప్రతిరైతు పొలం పాసుపుస్తకముతో రైతుసేవా కేంద్రంనకు వెళ్లి నమోదు చేసుకోవాలన్నారు. ఈపంట ప్రక్రియలో మండలంలోని చింతలచెరువు వెనుకంజలో ఉన్నందున త్వరితగతిన రైతులు పంటనమోదు చేసుకోవాలన్నారు.ఈ పంట నమోదు, ఈకెవైసి కొరకు మార్చి 3వరకు ప్రభుత్వం గడువిచ్చిందన్నారు. గడువులోగా రైతులందరు పంటనమోదు, ఈకెవైసి పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు.

## మండల వ్యవసాయాధికారిణిగా సుమతి



**రుద్రవరం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** రుద్రవరం మండల వ్యవసాయాధికారిణిగా జి.సుమతి మంగళవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండలంలోని వ్యవసాయ సిబ్బంది ఆమెను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సుమతి మాట్లాడుతూ కలిసికట్టుగా రైతుసంక్షేమానికి కృషిచేయాలని సూచించారు. ఏసమస్య ఉన్న సిబ్బంది తన దృష్టికి తేవాలని కోరారు.

## కేంద్ర సవరణ చట్టకు వ్యతిరేకము విదులు బహిస్కరణ



**కోవెలకుంట్ల, పిబ్రవరి 25,ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం ప్రవేషపెట్టిన న్యాయవాదుల సవరణ చట్టం 2025కు వ్యతిరేకముగా కోవెలకుంట్ల బార్‌అసోషియేషన్ అద్యక్షలు శ్రీనివాసలు అద్వర్యలో న్యాయవాదులు మంగళవారము కోర్టు విదులను బహిస్కరించారు. అనంతరము వారు కోర్టు బయట దర్నా చేపట్టారు. ఈసందర్బముగా న్యాయవాదులు మాట్లాడుతూ కేంద్రము న్యాయవాదులకు వ్యతిరేకముగా సవరణ చట్టాని ్ని ప్రవేషపెట్టడము సబబుకాదని చెప్పారు. ఈకార్యక్రమంలో సీనియర్ లాయర్లు జియల్ నరసింహులు, ప్రేమనాద్, తిరుపతయ్య, చంద్రుదు, యన్‌ఖాశీంసాహెబ్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన జ్ఞాన జ్యోతి శిక్షణ

**చాగలమర్రి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన చాగలమర్రిలోని జిల్లాపరిషత్ బాలుర ఉన్నతపాఠశాలలో ప్రారంభించిన జ్ఞానజ్యోతిశిక్షణ కార్యక్రమం మంగళవారం ముగిసింది. ఈ శిక్షణకు మండల విద్యాశాఖాధికారులు అనురాధ, నయంతుల్లా2లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జ్ఞానజ్యోతి శిక్షణ ద్వారా అంగన్‌వాడీ టీచర్లు నేర్చుకున్న ఆర్థిక విద్యాపద్ధతులు, బాలల అభివృద్ధికి అవసరమైన విధానాలు విధి నిర వ్వహణలో దోహదపడతాయన్నారు.ఈ శిక్షణలో ఐసిడిఎస్ సూపర్‌వైజరు సుశీలమ్మ జిల్లా రీసోర్స్ పర్సన్లు రవిశంకర్‌రెడ్డి, మహబుబ్ ఉశేన్‌లు పిల్లల సమగ్రఅభివృద్ధి, పోషణ, క్రియాత్మక బోధనపై పలు అంశాలను అంగన్‌వాడీ కార్యకర్తలకు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని సిడిపిఓ తేజోశ్వరి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థుల మనో వికాసానికి సైన్స్ ఫెయిర్‌లు ఎంతగానో పడతాయి..



**హోళగుంద, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త.:** విద్యార్థుల మనోవికాసానికి సైన్స్ ఫెయిర్ లు ఎంతగానో దోహదపడతాయని తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు సిబిఎన్ ఆర్మీ ముల్లా మోయిన్ ఆయేషా సిద్దిఖ ఉర్దూ తాత మీతో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అబూబక్కర్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ హోళగుంద మండల కేంద్రంలోని అయేషా సిద్ధిఖా ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబూబకర్ ఆధ్వర్యంలో మంగళవారం సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఈ సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థులు పలు ఆసక్తికరమైన ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. బయోడైవర్సిటీ అండ్ కన్సర్వేషన్, సైన్స్ అండ్ టెక్నాలజీ,జీర్ణ వ్యవస్థ,రక్త ప్రసరణ వ్యవస్థ, వంటి వివిధ ఎగ్జిబిట్లను ఏర్పాటు చేసి ఎంతో చక్కగా వివరించారు. ఈ సైన్స్ ఫెయిర్ కు విద్యార్థుల తల్లిదండ్రులతోపాటు, మండల కేంద్రంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలను ఆసక్తిగా తిలకించారు. వాటికి సంబంధించిన విశేషాలను చిన్నారులను అడిగి తెలుసుకున్నారు. భౌతిక, రసాయన, జీవశాస్త్రంతో పాటు హోం సైన్స్ విభాగాల్లో రూపొందించిన పరికరాలు, నమూనాలు, వాటి పనితీరును విద్యార్థులు వివరించారు. సైన్స్ ఫెయిర్ కు వచ్చిన ప్రతి ఒక్కరు అయేషా సిద్ధిఖా ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు ఏర్పాటు చేసిన ఎగ్జిబిట్ల ప్రదర్శన, విద్యార్థులు ప్రాజెక్టులను వివరించడాన్ని సైన్స్ ఫెయిర్ కు హాజరైన ప్రతి ఒక్కరూ ప్రశంసించారు.. విద్యార్థులకు ఇలాంటి జ్ఞానాన్ని అందిస్తున్న అయేషా సిద్ధిఖా ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులను ప్రశంసించారు.అదేవిధంగా మదరసా అయేషా సిద్దిఖా మదర్సా విద్యార్థులు ప్రదర్శించిన ఇస్లామిక్ ఎగ్జిబిట్లు ప్రాజెక్టులు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ గుండెపోటుతో మృతి

: మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**హోళగుంద, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త.:** మండల పరిధిలోని ముద్దట మగి గ్రామానికి చెందిన మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ కురువ గాదిలింగ 36 గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు ఈ సందర్భంగా మంగళవారం మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ కురువ గాదిలింగ గుండె పోటుతో మృతి చెందారు విషయం తెలుసుకున్న ఆలూరు నియోజకవర్గంలోని మాదాసి మాదారి కురువ సంఘం నాయకులు తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు ఎల్లార్తి దర్గప్ప హలహర్వీ జడ్పిటిసి లింగప్ప వైకాపా సీనియర్ నాయకుడు శేషప్ప కురువ సంఘం నాయకులు ప్రగాఢ సానుభూతి తెలిపి వారి కుటుంబాన్ని ప్రభుత్వం అదుకోవాలని వారు కోరారు మృతుడు కి భార్య ముగ్గురు ఆడపిల్లలు ఒక మగ పిల్లోడు ఉన్నారని వారు తెలిపారు

## రీసర్వే లో అవకాతవకలు ఉండకూడదు సబ్ కలెక్టర్

**ఎమ్మిగనూరు రూరల్. ఫిబ్రవరి ప్రభాతవార్త :** ఎమ్మిగనూరు మండలం పరిదిలోని రీ సర్వే పైలెట్ ప్రాజెక్టుగా ఎన్నికైన కడిమెట్ల గ్రామంలో జరుగుతున్న రీసర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించుకోవాలని సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్ అన్నారు. మండల పరిధిలోని కడిమెట్ల గ్రామంలో సచివాలయంలో రిసర్వే జరుగుతున్న విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు ఎలాంటి అవక తవకలు లేకుండా రైతులకు సేవలందించాలని అన్నారు రీ సర్వే, రెవెన్యూ సంబంధించిన అంశాలపై గ్రామ సచివాలయ కార్యాలయంలో సంబంధిత రెవెన్యూ అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శేష ఫణి, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ జ్యోతిర్మయి, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ శ్రీనివాస రాజు, మరియు సంబంధిత అధికారులు. రైతులు పాల్గొన్నారు.

## కలర్ పెన్సిల్ ముల్లుపై అతిచిన్న శివలింగం

0.5 సెంటీమీటర్ల అతి చిన్న శివలింగం





**ఆదోని రూరల్ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త.** ఆదోని మండలం అలసందగుత్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న విద్యార్థి హెచ్.శ్రావ్య మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కలర్ పెన్సిల్ ముల్లుపై 0.5 సెంటీమీటర్ల కలిగిన అతిచిన్న సూక్ష్మ కళాకృతిలో శివలింగ ఆకృతిని తయారు చేసి అబ్బుర పరచింది. డ్రాయింగ్ ఉపాధ్యాయుడు యన్.కీర ప్రత్యేక శిక్షణతో ఈ సూక్ష్మకళాకృతిని చేసినట్టు తెలిపింది. ఈ సూక్ష్మ కళను తయారు చేయడానికి ఒక గంట సమయం పట్టిందని తెలుపింది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గిరిజాదేవి విద్యార్థి హెచ్.శ్రావ్యని, డ్రాయింగ్ ఉపాధ్యాయుడు యన్.కీర ను ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రతిరైతు విశిష్ట సంఖ్యను నమోదు చేసుకోవాలి

-మండల వ్యవసాయాధికారిణి సుమతి

**రుద్రవరం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** రైతులకు బహుళప్రయోజనాలు కలిగించే విశిష్టసంఖ్యను ప్రతిరైతు నమోదు చేసుకోవాలని రుద్రవరం మండల వ్యవసాయాధికారిణి సుమతి సూచించారు. మండలంలోని నరసాపురం, టి.లింగందిన్నె గ్రామాల్లో మంగళవారం మండల వ్యవసాయాధికారిణి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యమ్రాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రైతు తప్పనిసరిగా విశిష్టసంఖ్యను కలిగి ఉండాలన్నారు. ఈ సంఖ్య కొరకు రైతులు పొలం పాస్‌బుక్, ఆధారుకార్డుకు లింక్ అయిన మొబైల్‌నెంబరును తీసుకుని రైతుసేవా కేంద్రాల సిబ్బంది ద్వారా నమోదు చేసుకోవాలన్నారు. నేటివరకు మండలంలో 5,250 మంది రైతులు నమోదు చేసుకున్నారన్నారు. మిగిలిన రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. భవిష్యత్తులో పిఎంకిసాన్, అన్నదాతసుఖీభవ, వ్యవసాయ యాంత్రీకరణపథకంతో పాటు ఇంకా పథకాలు పొందాలంటే నమోదు తప్పని సరి అని సుమతి సూచించారు. విస ్తరణాధికారులు రాజు, షఫిమాతబస్సుమ్, రైతు సేవ కేంద్రాల సిబ్బంది, లాలు,గోపి, విజయరాణి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.


## కళ్లను సంరక్షించుకోవాలి

**పత్తికొండ,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త:** పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ అంధత్వ నివారణ సంఘం దృష్టిలోపం ఉన్న 27 మంది బాలికలకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణి చేశారు.మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో కంటి వైద్య నిపుణులు డాక్టర్.హనుమంతరెడ్డి మాట్లాడుతు మన కళ్ళను సంరక్షించుకోవాల్సిన భాధ్యత మన మీదనే ఉందని,బాల్యం నుంచి మన కళ్ళ పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, మనం తినే ఆహారంలో సరియైన పోషక విలువలు కలిగిన పదార్థాలను ఎక్కువ తీసుకుంటే దృష్టిలోపాన్ని నివారించవచ్చునని, తర్వాత ఎక్కువగా టీవీలు, మోబైల్‌లు చూడడం వలన కూడా దృష్టిలోపాలు వస్తాయని, వంశపారంపర్యంగా కూడా దృష్టిలోపం వచ్చే అవకాశలు ఉన్నాయని డాక్టర్ తెలిపారు.స్కూల్ ఐ ప్రోగ్రామ్ కింద గత ఏడాది అక్టోబర్‌లో పాఠశాలలో చదువుతున్న బాలికలందరికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని ఇందులో 27 మంది బాలికలకు దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించి అద్దాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి,ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## బర్డ్‌ఫ్లూ వైరస్‌పై అపోహాలు వీడండి


: ప్రజలకు వలి చికెన్ సెంటర్ ఆధ్వర్యంలో అవగాహన

: చికెన్ పకోడ, ఉడికించిన గుడ్డు ఉచితంగా పంపిణి



**ఆత్మకూరు,ఫి బ్రవరి25,ప్రభాతవార్త:** ఇతర రాష్ట్రాలతో సహా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బర్డ్‌ఫ్లూ వైరస్ కోళ్లద్వారా సంభవించి ప్రజలకు వైరస్ సోకుతుంది. అనే విషయం అందరికి తెలిసిందే. అయితే బర్డ్‌ఫ్లూ వైరస్‌పై అపోహాలు వీడండి అంటూ మంగళవారం పట్టణంలోని వలి చికెన్ సెంటర్ ఆద్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. అక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరికి చికెన్ పకోడతో పాటు ఉడికించిన గుడ్డును ఉచితంగా పంపిణి చేశారు. ముఖ్యంగా చికెన్ కేంద్రాలలో వైరస్‌లు సోకకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోని ప్రజలకు ఇచ్చే ఆహరంపై నాణ్యత పరిణామాలు పాటిస్తామని తెలిపారు. అపరిశుభ్రంగా చికెన్ కేంద్రాలను ఉంచుకుంటే వైరస్‌లు రాక ఏమి వస్తుందని ప్రశ్నించారు. చికెన్ కోడిగుడ్డు తినడం వలన ఎలాంటి వైరస్‌లు సోకవు అనే విషయాని మరోసారి చాటి చెప్పారు. గ్రామీణ, పట్టణ ప్రజలు చికెన్ కేంద్రాలలో వచ్చి ధైర్యంగా ఎలాంటి వైరస్‌లు లేని చికెన్, కోడి గుడ్లు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు.

## కూరగాయాల సాగు రైతులు రాయితిలను సద్వినియోగం చేసుకోండి



**ఆత్మకూరు,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:** కూరగాయ పంటలను వేసుకున్న రైతులకు ఉద్యాన శాఖ నుండి రాయితీలను అందిస్తున్నామని ఉద్యాన అధికారిణి కే.చందన, విఏఏ అశోక్‌లు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కురుకుంద గ్రామంలో కూరగాయాల తోటలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూరగాయాలను వారం నుండి పదిరోజుల వరకు స్టోర్ చేసుకోవడానికి సబ్జీ కూలర్లలను రాయితీతో అందిస్తున్నామన్నారు. సబ్జి కూలర్లు కరెంట్‌గాని సోలార్ పవర్ గాని అవసరం లేకుండా కేవలం నీటితో పనిచేసే పరికరం ఉద్యాన శాఖ తరపు నుండి వీటికి 50శాతం రాయితీ ఉంటుందన్నారు. మామిడి తోటలతో వచ్చే చీడపీడలపై పూత పిందె సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శాస్త్రవేత్తలతో రైతులకు అవగాహన సదస్సును మార్చి 1వతేదిన కురుకుంద గ్రామంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. మామిడి రైతులందరు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పార్కింగ్.. పరేషాన్..!

**- ఆలూరు పట్టణంలో నానాటికి పెరుగుతున్న ట్రాఫిక్ సమస్య**
**- అస్తవ్యస్థంగా మారిన అరికెర రోడ్డు**



**ఆలూరు రూరల్, ఫిబ్రవరి25, ప్రభాతవార్త:** ఆలూరు పట్టణంలో నేషనల్ హైవే 167 ఏర్పడడంతో రోజు రోజుకు ట్రాఫిక్ అస్త వ్యస్థంగా మారింది. అలాగే ప్రధానంగా బళ్లారి-కర్నూలు, ఆలూరు-ఆదోని రహదారులు పూర్తిగా ట్రాఫిక్ సంబంధించినవని చెప్పుకోవచ్చు. అలాగే కర్ణాటకతోపాటు ఇటు అనంతపురం, కర్నూలు నుండి వచ్చే సాధారణ వాహనాలతోపాటు భారీ వాహనాలు వస్తుండడం, చిన్న చిన్న వాహన దారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దాంతోపాటు ప్రధానంగా అరికెర రోడ్డు గుండా పుణ్యక్షేత్రాలైన దేవరగట్టు, యల్లార్తి షేక్షావలి, షాషావలి దర్గాలకు వెళ్లే భక్తులు, సులువాయి, విరుపాపురం, అరికెరతోపాటు ముద్దనగేరి, కరిడిగుడ్డం, యల్లార్తి వంటి గ్రామాలకు వెళ్లే ప్రజలు, ప్రయాణికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. అలాగే అమావాస్యతోపాటు దేవరగట్టు బన్నీ ఉత్సవాల సమయంలో మరియు యల్లార్తి షేక్షావలి, షాషావలి ఉరుసు సమయంలో ఈ రస్తాలో వెళ్లే భక్తులతోపాటు ప్రయాణికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. వీటన్నింటికి ప్రధాన కారణం అరికెర రోడ్డులో ఇబ్రహీమ్ కాంప్లెక్ స్ నిర్మించారు. ఆ కాంప్లెక్స్‌లో దాదాపుగా 20రూమ్‌లు ఉండడంతో అందులో ప్రధానంగా ఫర్టిలైజర్స్, బట్టల షోరూమ్, మొబైల్‌లకు రిపేరీ షాప్‌లు, ఆం ధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ఉండడంతో వాటికి వచ్చే కస్టమర్లతోపాటు బ్యాంకుకు వచే చ రైతులు, వా ్యపారస్థులు ఆ రోడ్డుకు వాహనాలు అడ్డదిడ్డంగా పెడుతుండడంతో ట్రాఫిక్‌కు తీవ్ర సమస్య ఏర్పడుతుందని కాంప్లెక్స్‌కు సమీపంలో ఉండే వ్యాపారస్థులు ఆరోపిస్తున్నారు. దీనికితోడు బ్యాంకుకు రుణాల కోసం వచ్చే రైతులతోపాటు వివిధ పనుల నిమిత్తం, వ్యాపార నిమిత్తం వచ్చే ప్రజలు అడ్డదిడ్డంగా రోడ్డుమీద వాహనాలు ఆపి వెలుతుండడంతో ఇటు వాహనదారులతో పాటు ప్రయాణికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. అలాగే స్కూల్ నుండి ఇంటికి వెళ్లే విద్యార్థులు ఈ రహదారిలోనే వెలుతుండడంతో ఆ సమయంలో వాహనాలు అడ్డదిడ్డంగా ఉండడంతో ఆటోవాళ్లు ఇష్టానుసారంగా వస్తుండడంతో పలుమార్లు విద్యార్థులకు గాయలైన సందర్భాలు లేకపోలేదు. అయితే ఇంత పెద్ద బిల్డింగ్ నిర్మించిన సమయంలో వాహనాల కోసం పార్కింగ్ ఏర్పాటు చేయకపోవడంతో వాహ నదారులు రోడ్డుకు అడ్డదిడ్డంగా వాహనాలను నిలిపి వెలుతున్నారు. వీటన్నింటికి ప్రధాన కారణం షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ సమయంలో వాహనాల పార్కింగ్‌కు స్థలం ఏర్పాటు చేయకపోయిన అనుమతి ఇచ్చిన పంచాయతీ అధికారుల నిర్లక్ష్యమని అటుగా వెళ్లే ప్రయాణికులతోపాటు భక్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి ఆ బిల్డింగ్‌కు ఎలాంటి అనుమతులు ఉన్నాయో తనిఖీలు చేసి ఆ రోడ్డు ట్రాఫిక్ సమస ్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై డీఎల్‌పీవో వీరభద్రప్పను ప్రభాతవార్త వివరణ కోరగా గతంలో ఉన్న అధికారులు ఎలా పర్మిషన్ ఇచ్చారో తనకు తెలియదని అలాగే బిల్డింగ్ నిర్మాణ సమయంలో సెల్లింగ్ పార్కింగ్ ఏర్పాటు చేసుకోవాల్సి ఉందన్నారు. అయితే ఆ బిల్డింగ్‌ను దానికి సంబంధించిన ఫైల్స్‌ను పరిశీలిస్తానని అలాగే షాపింగ్ కాంప్లెక్స్ యజమానితో మాట్లాడి అక్కడ వాహనాలు నిలపకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచిస్తానని ఆయన తెలిపారు.

# ముగిసిన శ్రీశైలం గవర్నర్ పర్యటన



**శ్రీశైలంప్రాజెక్టు,పిబ్రవరి25,ప్రభాతవార్త**
ఏపి గవర్నర్ అబ్దుల్ నజీర్ దంపతుల శ్రీశైలం రెండురోజుల పర్యటన ముగించుకొని మంగళవారంనాడు తిరుగు ప్రయాణం అయ్యారు. ఉదయం శ్రీశైలం నుండి సుండిపెంట హెలిపా ్యడ్ వద్దకు చేరుకొని విజయవాడకు బయలు దేరివెళ్లారు. రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్‌కు సుండిపెట హెలిప్యాడ్ వద్ద మంత్రులు ఎన్ఎండి ఫరూక్, ఏమ్మేల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, జిల్లా కలేక్టర్ రాజకుమారిగణియా, కర్నూలు జిల్లా ఎస్పి విక్రాంత్ పాటిల్, జెసి సి. విష్ణుచరణ్‌కు ఘనంగా విడ్కోలు పలికారు.

## నాలుగు మండలాలుగా విభజించాలి.

: ట్రాఫిక్ నీటి సమస్యలు పరిష్కరించాలి



**ఆదోని ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :**
ఆదోని నియోజకవర్గ సమస్యలపై కలెక్టర్ ను మంగళవారం ఆదోని టిడిపి మాజీ ఇంచార్జ్ మరియు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ కలిశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదోనిలో అనేక సమస్యలు ఉన్నాయి వాటిని తొందరగా పరిష్కరించాలని కలెక్టర్ రంజిత్ భాషాను మర్యాదపూర్వకంగా జరిగిందన్నారు. ఆదోనిలో ప్రధానంగా రోడ్ల వెడల్పు, ట్రాఫిక్ సమస్య నియోజకవర్గం రాబోయేది వేసవి కాలంలో ఏర్పడేటువంటి మంచినీటి సమస్య గురించి అతి పెద్ద ఆదోని మండలాన్ని నాలుగు మండలాలుగా విభజించాలని కోరుతూ ఈ కార్యక్రమంలో నాగనాథనల్లి రవి, రాఘవరెడ్డి చిరంజీవి, కుప్పగళ్ళ హనుమంతు టిడిపి నాయకులు పాల్గొన్నారు

## ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

**- ఆదోని సబ్‌కలెక్టర్ మౌర్యభరద్వాజ్**
**- తహశిల్దార్‌తో కలిసి తుంగభద్ర నది పరిశీలన**



**మంత్రాలయం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:**
మంత్రాలయం మండలంలో ఉన్న తుంగభద్ర నదినుండి ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే వారిపై క ఠిన చర్యలు తప్పవని ఆదోని సబ్‌కలెక్టర్ మౌర్యభరద్వాజ్ అన్నారు. మంగళవారం నియోజకవం కేంద్రమైన మంత్రాలయంలో ఉన్న తుంగభద్ర నదిని పరిశీలించారు. ఇసుక అక్రమార్కులు ఎక్కడెక్కడ నుండి ఇసుకను రవాణా చేస్తున్నారో పరిశీలించారు. ఎవరుకూడా నదినుండి ఇసుకను అక్రమంగా రవాణా చేయడానికి వీలులేదన్నారు. అధికారుల అనుమతి ఉంటేనే ఇసుకను రవాణా చేయాలన్నారు. అనుమతులు లేకుండా ఇసుకను రవాణాచేస్తే వాహనాలను సీజ్‌చేయాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ, పోలీస్ అధికారులు ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలన్నారు. వీరివెంట హౌసింగ్ డిఈ లాల్‌కృష్ణయ్య, సిఐ రామాంజులు, విఆర్‌ఓ భీమన్నగౌడు తదితరులు ఉన్నారు.

## సిసిరోడ్డును పరిశీలించిన సబ్‌కలెక్టర్



**చిలకలడోణ(మంత్రాలయం), ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని చిలకలడోణ గ్రామంలో నూతనంగా నిర్మించిన సిసిరోడ్డును ఆదోని సబ్‌కలెక్టర్ మౌర్యభరద్వాజ్ మంగళవారం పరిశీలించారు. ఏపి ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకులు గుండుపోగు నేపాల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిసిరోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిట్నెస్ అధికారుల నిదేవిక మేరకు చర్యలు ఉంటాయన్నారు. త్వరితగతిన సిసిరోడ్డు నిర్మాణాన్ని పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సిసిరోడ్డుపై నడవాలంటే గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని నేపాల్ సబ్‌కలెక్టర్ దృష్టికి తెలియజేశారు. కావున అధికారులు త్వరితగతిన ఈరోడ్డును పూర్తిచేయాలన్నారు. వీరివెంట సల్మాన్, నాగన్న, ఏసుమిత్ర తదితరులు ఉన్నారు.

## పశుగ్రాసం దగ్ధం

**కొత్తపల్లి, ఫిబ్రవరి25ప్రభాతవార్త :**



పశువుల మేత కోసం సిద్దంగా ఉంచుకున్న పశుగ్రాసం దగ్ధమైన సంఘటన మంగళవారం మండల కేంద్ర ం కొత్తపల్లి లో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తపల్లి గ్రామానికి చెందిన ప్రాతకోట వెంకటరమణ, జి. మల్లయ్య లు సుమారు 40 ట్రాక్టర్‌ల గడ్డిని కల్లంలో వేసుకుని గడ్డివామి వేసేందుకు సిద్దంచేసుకున్నారు. వారు కల్లం దగ్గర నుంచి భోజనం చేసెందుకు ఇంటికి వెళ్లారు. అప్పటికే కల్లంలో పెద్ద మంటలు చేలరేగాయి. కొంత మంది స్థానికులు చూసి వారికి చెప్పారు. వారు అక్కడికి వెళ్లె సరికి పశుగ్రాసం మొత్తం మంటల్లో కాలి బూడిదపాలైంది. స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకుని అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకురావడంతో పక్కన ఉన్న గడ్డివాములకు ముప్పుతప్పిందని స్థానికులుతెలిపారు. మొత్తం ఆరు గడ్డివాములు ఈ ప్రమాదంలో కాలిపోగ సుమారు రూ. 2లక్షల మేర నష్టం వాటిల్లిందని బాధితులు వాపోతున్నారు.

# రాష్ట్ర మంత్రి బీసీ సొంత నిధులతో ఉచిత లడ్డు ప్రసాదం

**బనగానపల్లెరూరల్, ఫిబ్రవరి25, ప్రభాతవార్త:**
బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటిలో వెలసిన శ్రీ ఉమామహేశ్వరస్వామి అమ్మవార్ల దేవస్థానం నందు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం స్వామి వారికి మహానా ్యస పూర్వక రుద్రాభిషేకం, కుంకుమార్చన, సహస్రనామావళి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించి ధ్వజారోహణంతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అత ్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగానే రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ఆయన సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డిల సొంత నిధులతో దర్శనానికి వచ్చే భక్తులకు ఉచితంగా లడ్డు ప్రసాదాన్ని ఆలయ కార ్యనిర్వహణాధికారి బి. చంద్రుడు మరియు ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు, టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ ్యతోపాటు యాగంటిపల్లె ఉపసర్పంచ్ బండి మౌలీశ్వరరెడ్డిలు పంపిణీ చేశారు.



ఈ కార్యక్రమంలో భాగంగా టంగుటూరి శీనయ ్య, బండి మౌలీశ్వరరెడ్డిలు మాట్లాడుతూ మహాశివరా త్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా యాగంటి క్షేత్రం నందు రాష్ట్ర ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి తన సొంత నిధులతో యాగంటి క్షేత్రాన్ని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు శ్రీ ఉమామహేశ్వరస్వామి అమ్మవార్ల దర్శన అనంతరం ఉచితంగా లడ్డు ప్రసాదాన్ని పంపిణీ చేయడం చాలా హర్షించదగ్గ విషయమని వారన్నారు. ఈ ఉచిత లడ్డు ప్రసాదాన్ని మూడు రోజులపాటు పంపిణీ చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ ్యక్షులు మల్లారెడ్డి, మీరాపురం బత్తుల భాస్కర్‌రెడ్డి, బోరెడ్డి మల్లేశ్వరరెడ్డి, భరతుడు, విష్ణువర్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 2వ వార్డుకు అధికారులు ప్రజాప్రతినిధులు పరుగులు

**- అస్తవ్యస్థంగా తయారైన పైప్‌లైన్‌లకు మరమత్తు పనులు**
**- 2వ వార్డు నీటి సరఫరాకు యుద్ధప్రాతిపదికన చర్యలు**
**- వార్త కథనానికి స్పందన**



**పెద్దకడుబూరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పెద్దకడుబూరులో 2వ వార్డుకు మెయిన్ రోడ్డు వెంబడ వెళ్లే పైప్‌లైన్ అస్తవ్యస్థంగా తయారై నెలరోజులుగా నీటి సరఫరా బంద్ కావడంతో 2వ వార్డు ప్రజలు నీటి కోసం పడుతున్న ఇబ్బందులను వార్త దినపత్రికలో ఈ నెల 24న సోమవారం 2వ వార్డుకు నెలరోజులుగా నీటి సరఫరా బంద్, అవస్థలు పడుతున్న వార్డు ప్రజలు అనే శీర్షిక ప్రచురితం కావడంతో అధికారులు, ప్రజాప్రతినిధులు మంచినీటి సరఫరా చేయించేందుకు 2వ వార్డుకు పరుగులు తీశారు. ఎంపిడిఓ నాగరాజు ప్రత్యేక చొరవ తీసుకుని ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ, సర్పంచ్ రామాంజనేయులుతో మాట్లాడి మరమత్తు పనులు చేపట్టేలా యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టారు. మంగళవారం గ్రామ సర్పంచ్ రామాంజనేయులు ఆద్వర్యంలో గ్రామ చావడి సమీపంలో ప్రధాన రహదారి వెంబడ ఉన్న పైప్‌లైన్లకు వెల్డింగ్ చేయించారు. తాగునీటి కోసం ఏ ఒక్కరు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని పైప్‌లైన్లు అస్తవ్యస్థమైనందు వల్లే 2వ వార్డుకు నీటిని అందించేందుకు కాస్త ఆలస్యమైందని ఇక నుంచి ప్రజలకు ఇబ ్బంది లేకుండ మంచి నీటి సరఫరా అందిస్తామని గ్రామ సర్పంచ్ తెలిపారు. నీటి సమస్య పరిష్కరించినందుకు చర్యలు చేపట్టిన ఎంపిడిఓ నాగరాజు, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ, గ్రామ సర్పంచ్ రామాంజనేయులుకు వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రమాదవశాత్తు చెరకుపంట దగ్ధం

**- పూర్తిగా కాలిపోయిన పంట - కౌలురైతుకు రూ.5 లక్షలు నష్టం**
**- ప్రభుత్వం ఆదుకోవాలని రైతు వేడుకోలు**





**మంత్రాలయం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ప్రమాదవశాత్తు చెరకుపంట దగ్ధమైన సంఘటన మంగళవారం జరిగింది. తద్వారా రైతుకు సుమారు రూ.5 లక్షలు నష్టం వాటిల్లింది. వివరాల మేరకు గ్రామానికి చెందిన కురువ గుడిసె నాగుడు అనేరైతు తుంగభద్ర నదీతీరంలో ఉన్న ఎకరా పొలాన్ని కౌలుకు తీసుకొని చెరకుపంట సాగుచేశాడు. ఆరుగాలం కష్టపడి రూ. లక్షలు పెట్టుబడిపెట్టి ఈ పంటచెరకుపంట పండించాడు. ప్రస్తుతం పంట చేతికివచ్చి రైతుకు డబ్బులు వచ్చేస్థితిలో ఉంది. అయితే మధ్యాహ్న సమయంలో చెరకుపంట సాగుచేసిన పొలంలోనుండి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. గమనించిన స్థానిక రైతులు పొలం సాగుచేసిన రైతుకు సమాచారం అందించారు. రైతులు మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. మంటలు అదుపులోకి రాకపోగా అగ్నిమాపక సిబ్బంది వచ్చేలోపు రైతుకు జరగాలి ్స న నష్టం జరిగిపోయింది. చేతికి వచ్చినపంట. అగ్నికి అహుతి కావడంతో రైతుకు దిక్కుతోచని స్థితి ఏర్పడింది. ప్రభుత్వ అధికారులు స్పందించి పంటనష్టం జరిగిన రైతును ఆదుకోవాలని రైతు, గ్రామానికి చెందిన రైతులు కోరుతున్నారు.

# భక్తుల సౌకర్యార్థం యాగంటిలో.. ఉచిత లడ్డు వితరణ

**- లడ్డు ప్రసాదాన్ని స్వయంగా తయారుచేసిన బీసీ ఇందిరారెడ్డి**



**బనగానపల్లెరూరల్, ఫిబ్రవరి25, ప్రభాతవార్త:**
బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి అమ్మవార్లు ఏకశిల పై స్వయంభుగా వెలసిన యాగంటి క్షేత్రంలో ఈనెల 26/2/2025 నుంచి 1/3/2025 వరకు శ్రీ స్వామి అమ్మవార్లకు అత ్యంత వైభవంగా కళా ్యణం, వసంతోత్స వం, రథోత్స వం, తెప్పోత్స వం వేడుకలు ప్రతి ఏటా నిరాడంబరంగా నిర్వహిస్తారు. ఇక్కడికి భక్తులు బనగానపల్లె నుంచే కాకుండా సుదూర ప్రాంతాలైన తెలంగాణ, కర్ణాటక, చెన్నై, కేరళ నుండి భక్తులు తరలివస్తుంటారు. ఈ మేరకు వారి సౌకరా ్యర్థం రాష్ట్ర ఆర్‌అండ్‌బీ, ఐఅండ్‌ఐ శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఆయన సతీమణి బీసీ ఇందిరారెడ్డి భక్తులకు ఉచితంగా లడ్డు ప్రసాదాన్ని అందించాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు తమ సొంత నిధులతో లడ్డును అందించాలనే ఆలోచనతో బీసీ ఇందిరారెడ్డి స్వయంగా లడ్డు తయారి కార ్యక్రమంలో పాల్గొన్నారు. అదే విధంగా యాగంటి క్షేత్రంలో ఎప్పుడులేని విధంగా మూడు రోజులపాటు టోల్‌గేట్‌ను వసూళ్లు చేయకూడదని మంత్రి సూచించారు. అలాగే బనగానపల్లె పట్టణంలోనే కాకుండా అన్ని గ్రామాల్లో ప్లాస్టిక్ నిర్మూలనకు సహకరించాలని అదే విధంగా యాగంటి క్షేత్రంలో కూడా ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిస్థాయిలో నిర్మూలించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ ఆర ్యవైశ ్య మహాసభ నందా ్యల జిల్లా అధ్యక్షులు, టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ ్యక్షులు టంగుటూరి శీనయ్య, యాగంటిపల్లె ఉపసర్పంచ్ బండి మౌలీశ్వరరెడ్డి, మీరాపురం బత్తుల భాస్కర్‌రెడ్డి, బండి హర్షవర్ధన్‌రెడ్డి, బీసీ మదన్‌భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న భక్తులకు త్రాగు నీటి సౌకర్యం ఏది...?



**శ్రీశైలంప్రాజెక్టు, పిబ్రవరి25, ప్రబాతవార్త :**
శ్రీశైలం మల్లన్న భక్తులకు గ్రాగు నీటి సౌకర్యం కల్పిస్తున్నమని దేవస్థానం అధికారుల మాటల్లో ఎంత వరకు నిజం ఉందో కాని నీటిలేమితో మాత్రం శ్రీశైలం ఆర్టిసి బస్టాండు వద్ద ఉన్న మినరల్ వాటర్ ప్లాంటు్ల చూసే్త అర్ధం అవుతుంది. వాటర్‌ప్లాంటులో నీరు లేక దర్శనమిస్తుంది, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగుతున్న నేపధ్యాంలో భక్తులకు సౌకర్యవంతంగా త్రాగునీరు అందిస్తున్నామని చెప్పిన అధికారులు వాటర్ ప్లాంటు వద్దకు భక్తులు వచ్చి నీరులేక వేనుతిరిగిపోతున్నారు. నీరు వాటర్‌ప్లాంటులో లేకపోవడం ఎవరి నిర్లక్ష్యం అన్నది వెలుగు చూడాల్సి ఉంది. భక్తులకు త్రాగునీటి అవసరాలను తీర్చే విధంగా సంబంధిత అధికారులు పనిచేసారా...? చేయలేదా...? అన్న విషయం తెలియాల్సి ఉంది. త్రాగునీరు భక్తులకు అందిచాలన్న విషయంపై అధికారుల అశ్రద్ధ కొట్టోచ్చినట్లు ఉంది. మహాశివరాత్రికి తరలివచ్చిన భక్తులకు మినరల్ వాటర్ ప్లాంట్లలో త్రాగునీటిని అందించాలని భక్తులు కోరుతున్నారు.

## విద్యుత్‌శాఖ అధికారుల నిర్లక్ష్యం...

**అగ్నికి ఆహుతైన పశుగ్రాసం**
**- ప్రమాదంలో పూర్తిగా కాలిపోయిన పశుగ్రాసం...**
**రూ.50 వేలు నష్టం...**



**మద్దికెర, ఫిబ్రవరి25, ప్రభాతవార్త;**
మండలంలోని ఎడవల్లి గ్రామంలో విద్యుత్‌శాఖ అధికారుల నిర్లక్ష్యంతో నిల్వ చేసుకున్న పశుగ్రాసం మంగళవారం అగ్నికి ఆహుతయ్యింది. రైతు ఆవుల విశ్వనాథ్‌కు చెందిన పశుగ్రాసం సమీపంలో విద్యుత్ తీగలు వేలాడుతున్నాయి. ఆ విద్యుత్ తీగలు షార్ట్ అయ్యి నిప్పు రవ్వలు రావడంతో పశుగ్రాసానికి నిప్పు అంటుకుని కాలిపోయిందని బాధితా రైతు వాపోయాడు. గతంలో అనేకమార్లు విద్యుత్‌శాఖ అధికారులకు తీగల ఎత్తును పెంచాలని తెలియజేసినప్పటికీ పట్టించుకోలేదన్నారు. ప్రస్తుతం ఆ విద్యుత్ వైర్ల వల్ల దాదాపు రూ.50 వేలు విలువ చేసే పశుగ్రాసం అగ్నికి ఆహుతై బూడిదపాలు అయ్యిందని బాధితుడు ఆవుల విశ్వనాథ్ వాపోయాడు. నష్టపోయిన బాధితా రైతును ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## అహోబిల లక్ష్మీనరసింహస్వామి పార్వేట చివరిలో

**రుద్రవరం, ఫిబ్రవరి 25, ప్రభాతవారత**
ఆళ్లగడ్డ-అహోబిలం ప్రధాన రహదారిలో హరినగరం గ్రామ సమీపంలో ఉన్న ఇస్కాన్ ఆలయం వారి ఆధ్వర్యంలో అహోబిల లక్ష్మీనరసింహస్వామి పార్వేట ఉత్స వాల్లో చివరిరోజైన బుధవారం అంగరంగవైభవంగా వేడుకలు నిర్వహిస్తున్నట్లు అహోబిల ఇస్కాన్ అధ్యక్షులు చంద్రకేశవదాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుద్రవరం భక్తుల పూజలందుకుని అహోబిలానికి వెళ్తున్న సందర్భంగా ఇస్కాన్‌భక్త బృందంతో కీర్తనలు, తులసి హారతీ, గౌరహారతీ, అతిథులకు సత్కారం, బోజన ప్రసాదం, ముఖ్య అతిథులచే ప్రవచనాలు, గురువు వీరామోహన్ ఆధ్వర్యంలో సత్యమ్మతల్లి భజనబృందంతో చెక్కభజన, ఇస్కాన్ భక్తబృందం వారితో కీర్తన, పూలు, దీప దూపా ఆరాధనతో ఆహ్వాన కార్యక్రమం, గురువారం ఉదయం మంగళహారతీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆళ్లగడ్డ ఎంఎల్ఏ భూమాఅఖిలప్రియ, మాజీ ఎంఎల్‌సి గంగుల ప్రభాకం రెడ్డిలు హాజరవుతున్నారని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని ఇస్కాన్ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా పార్వేట పల్లకి వీడ్కోలు పలికే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు

## నిఘా నీడలో మహానందీశ్వరుడి బ్రహ్మోత్సవాలు

**నంద్యాల, పిబ్రవరి 25, ప్రభాతవార్తప్రతినిధి**
మహాశివరాత్రిని పురస్కరించుకుని మహానందిలో నిర్వహించే నందీశ్వరుడి బ్రహ్మోత్సలు ఎయస్ జావళిఅల్ఫోన్స్ నేతృత్వం బారీ నిఘా నీడలో ఉత్స వాలు నిర్వహిస్తున్నారు. బారత దేశంలో ఎంతో ప్రవిత్రత కలిగిన అలయం మహానందీశ్వరుడి అలయం ఇక్కడ తీర్థం కూడా శివుడి కిందనే ఉంటుంది అలాగే క్షేత్రము కూడా ఇక్కడే ఉంటుంది కాబట్టి ఈ అలయానికి చాలా ప్రత్యేకత ఉంది. ఈ ఉత్పవాలు మార్చి 3వ తేది వరకు అత్యంత శోబాయమానముగా నిర్వహిస్తారు కాబట్టి ఇక్కడకు వేలాది మంది భక్తులు హాజరు అవుతారు కాబట్టి జిల్లా యస్‌ని సారథ్యంలో ఎయస్‌పి జావళి అల్ఫోన్స్ బందో బస్తు నిర్వహిస్తున్నారు.

